విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ సోమవారం 21 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఇందిరమ్మ

# ఇండ్ల నిర్మాణం




**మన వార్త** వచ్చే నాలుగేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి చెప్పారు. హైదరాబాద్?కలెక్టరేట్?లో గోషామహల్ కు చెందిన 144 మంది పేద కుటుంబాలకు డబుల్?బెడ్?రూమ్?ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, పొన్నం ప్రభాకర్?పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల వాటాను అడిగి తీసుకుంటామన్నారు. కేంద్ర హౌసింగ్ జాయింట్ సెక్రటరీని పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా, ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెట్టినా అభివృద్ధి, సంక్షేమం ఆగదని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాలేదని, అప్పుడే బీఆర్ఎస్?నేతలు రోడ్డెక్కి గగ్గోలు పెట్టడంలో అర్థం లేదన్నారు. 10 ఏండ్లలో బీఆర్ఎస్?ప్రభుత్వం చేయలేని పనులను తాము 10 నెలల్లో చేసి చూపిస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతవాసులకు ఇండ్లు, ఉద్యోగం, ఉపాధి కల్పిస్తుంటే ఓర్చుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్?మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్షాలు ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నాయని, మూసీ పునరుజ్జీవంపై అనేక అభాండాలు వేస్తున్నాయని మండిపడ్డారు. మూసీ రివర్?బెడ్?బాధితులకు ఇండ్లతోపాటు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే ఓర్వలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన ఎలా చేయాలో, ప్రతిపక్షాలకు ఎలాంటి గౌరవం ఇవ్వాలో తెలుసు అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గోషామహల్ నియోజక వర్గములోని144 మంది పేదలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మేడ్చల్?జిల్లా రాంపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి పట్టాలు అందజేశామని చెఉప్పారు. దీపావళి తర్వాత ఇండ్లలోకి వెళ్లాలని చెప్పారు. ఎమ్మెల్యేలు రాజాసింగ్, శ్రీగణేష్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, రహమత్ బేగ్, అడిషనల్?కలెక్టర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ వద్ద మూడేండ్లు ఉంటా..

### సీఎం చెప్పినట్టుగా సుందరీకరణ ఆపేస్తారా?



**మన వార్త** సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా మూసీ వద్ద మూడు నెలలు కాదు.. మూడేండ్లు ఉంటే పేదల ఇండ్ల కూల్చివేతలు ఆపేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నాగోల్‌లోని సీవరేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడే మూసీకి సమీపంలో ఉండే నింబిలి అడ్డా, మొజాంజాహీ మార్కెట్ వద్ద ఉన్నానని చెప్పారు. అనుమతులు తీసుకొని, పన్నులు క ట్టిన పేదలను కబ్జాకోరులుగా చిత్రీకరించడంపై మండిపడ్డారు. పేదల ఇండ్లను కూల్చివేసి, బస్టాండ్, మెట్రో స్టేషన్ ఎలా ఉంచుతారని ప్రశ్నించారు. మూసీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా, ఇండ్లను కోల్పోతున్న పేదలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉ ం టుందని స్పష్టం చేశారు. మూసీ వెంబడి ఇండ్ల ను కోల్పోతున్నవారికి అండగా నిలుస్తూ వారి తరఫున రాజ్యాంగ, న్యాయపరంగా రక్షణ కల్పిస్తామని, ఇప్పటికే 500 మందికి ఊరటనిచ్చే లా హైకోర్టులో స్టే ఆర్డర్లు వచ్చాయన్నారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్, ఎస్టిమేషన్ లేనప్పుడు పేదల ఇండ్లను ఎందుకు కూలగొొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలంటున్న అధికారులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదలను ఇబ్బంది పెడితే బీఆర్ఎస్ సహించబోదని హెచ్చరించారు.

## గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..




**మన వార్త** గ్రూప్–1 పరీక్షలపై తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. జీవో 29ను రద్దు చేయాలని, గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. అభ్యర్థుల ధర్నాలకు రాజకీయ పార్టీలు మద్దతు తెలపడంతో శుక్ర, శనివారం రెండ్రోజులు హైదరాబాద్ నగరంలో పలు హింసాత్మక ఘటనలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో అభ్యర్థులతో మంత్రులు శనివారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఇవాళ(ఆదివారం) రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. మరోవైపు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలను గ్రూప్–1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు తుది పరీక్షల కోసం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. మ్పొత్తం 563 పోస్టులకు గానూ 31,382మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. తమ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్?పీఎస్సీ అభ్యర్థులకు సూచించింది. పరీక్షల నిర్వహణపై ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. రోజుకో హాల్ టికెట్‌తో అభ్యర్థులు రావొద్దని చెప్పింది. తొలి రోజు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లిన హాల్ టికెట్‌నే మిగిలిన రోజులూ తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేసింది. అయితే హాల్ టికెట్లను ఇప్పటికీ 10శాతం మంది డౌన్ లోడ్ చేసుకోలేదు. వీరంతా నిరసనల్లో పాల్గొంటున్నారు. పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్ – 1 పరీక్షలు రద్దు కాగా.. మూడోసారీ అదే పరిస్థితి ఎదురవుతుందనే ఆందోళనలో 90శాతం మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మల్కాజిగిరిలో ఉంటున్నారా..?

# అయితే జర జాగ్రత్త




**మన వార్త** మల్కాజిగిరిలో అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ హల్?చల్ చేసింది. దృష్టి మరల్చి మొబైల్ ఫోన్?లు చోరీ చేసిన ఘటనలు కలకలం రేపాయి. ఆదివారం ఉదయం (అక్టోబర్ 20, 2024) ఆనంద్ బాగ్?లో పాల కోసం వెళ్లిన వ్యక్తి వద్ద నుంచి అందరూ చూస్తుండగానే దర్జాగా పాకెట్?లో నుంచి దుండగులు ఫోన్ కొట్టేసి జంప్ అయిపోయారు. ఈస్ట్ ఆనంద్ బాగ్?లోని మార్కెట్?కు వెళ్లిన మరో వ్యక్తి వద్ద నుంచి కూడా మొబైల్ చోరీ చేశారు. మొత్తం రెండు చోట్ల ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు కొట్టేసినట్లు తెలిసింది. ఈ అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ ఒక పక్కా ప్లాన్ ప్రకారం మొబైల్స్ కొట్టేస్తున్నారు. ‘ నీ డబ్బులు కింద పడ్డాయి’ అని చెప్పి ఆ వ్యక్తి దృష్టి మరల్చి జేబులో ఉన్న మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. అప్పటికే బండి స్టార్ట్ చేసి ఇద్దరు యువకులు వెయిటింగ్?లో ఉండగా వారి బండిపై ఎక్కి నిందితుడు పరారైనట్లు బాధితుడు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు. హైదరాబాద్? నగరంలో అపరిచితుల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## యువతిని బైక్పై తీసుకెళ్లి

# పెట్రోల్ పోసి నిప్పంటించాడు..



**మన వార్త** బద్వేల్ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెండ్లి చేసుకోవాలని బలవంతం చేయడంతో యువతిని అడ్డు తొలగించేందుకు నిందితుడు విఘ్నేశ్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు విచారణలో ప్రాథమికంగా తేల్చారు.ఆ యువతి అతనికి చిన్నతనం నుంచే పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల విఘ్నేశ్కు వేరొకరితో వివాహమైంది. ఈ క్రమంలో పథకం ప్రకారమే యువతిని బైక్పై తీసుకెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పేర్కొన్నారు.

# అనాథ యువకుడు మృతి



**జహీరాబాద్, అక్టోబర్ 20 (మన వార్త):** అనాథ యువకుడు వాగులో మునిగి చనిపోయినట్లు జహీరాబాద్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హన్మంత్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం, చాల్కి గ్రామ శివారు వాగులో (కాత్వ) గోపాల్, (18) అను అనాథ బాలుడు రెండు రోజుల క్రితం స్నానం కు వెళ్లి, ప్రమాద వశాత్తు మునిగి చనిపోయినట్లు తెలిసి, సిఐ జక్కుల హన్మంత్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశీలించి హద్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## క్రీడలతో మానసిక ఉల్లాశం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..




**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** క్రీడలతో మానసిక ఉల్లాశం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం సిరిసిల్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ లో రాజన్న సిరిసిల్ల ప్రీమియం సీజన్ 2 కాంగ్రెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రినివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు. యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు .యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులను అందజేశారు.

## రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు విరాళం..



**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ వాస్తవ్యులు ఉప్పల రాజ్ కుమార్ స్నేహ దంపతులు ఆదివారం రాజన్న దర్శనం చేసుకున్న అనంతరం భక్తులకు ఉచిత అన్న ప్రసాదం కొరకు రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు 31,116 చెక్కును విరాళంగా ఆలయ ఈవో కె వినోద్ రెడ్డికి అందజేశారు.

## మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి ఆధ్వర్యంలో రైతు భరోసా ఇవ్వాలని ధర్నా



**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద అర్బన్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం,వర్షాకాలం రైతు భరోసాను విడుదల చేయాలని కోరుతూ రోడ్డుపై బైటాయించి ధర్నా రాస్తారోకో,అబద్ధపు హామీలతో రైతులను, హైడ్రా పేరుతో అమాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20 ( మన వార్తా ప్రతినిధి)** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుమారుడు భార్గవ్- చిద్విత సాయిల రిసెప్షన్ ఖమ్మంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ రిసెప్షన్ కి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబసభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు ఆశీస్సులు అందజేశారుఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ,పెద్దన్న వద్దిరాజు కిషన్, కుమారుడు నాగరాజులతో కలిసి నూతన వధూవరులు భార్గవ్-చిద్విత సాయిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు మాజీ ఎంపీ నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు ఈ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు, వెంకట వీరయ్య-మహాలక్ష్మీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు

## నవంబర్ 5న ఖమ్మంలో గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 5న ఖమ్మం లో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం జరుగుతుందని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కున్సోత్ షణ్ముఖ్ తెలిపారు. గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా ప్రధమ వర్ధంతి సందర్భంగా జరిగే సమ్మేళనం సందర్భంగా మంగపేట గ్రామం లో ప్రచార కరపత్రం విడుదల చేశారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరం గిరిజన సంఘం పోరాడుతుందని అన్నారు, సమ్మేళనం విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు, ప్రచార కరపత్రం విడుదల కార్యక్రమంలో సంఘం మండల నాయకులు యూటీఎఫ్ నాయకులు గుగులోత్ భీమారావు , గుగులోత్ బాబూరావు,హతీరం,జగన్ .జిల్లా నాయకులు అమర్సింగ్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మగ్దూమ్ భవన్ నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న కునంనేనిసాంబశివరావు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20 (మన వార్తా ప్రతినిధి)** రాష్ట్రం లో ఎటు చూసినా ఇబ్బంది వాతావరణం కనిపిస్తుంది..బీజేపీ.బీఆర్ఎస్ ఇద్దరికీ ఒక్క అజెండా ఉంది..అందుకే ఈ ప్రభుత్వం మీద దాడి చేసే ప్రయత్నం చేస్తుంది...వల్ల ఆస్తులు పరిరక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తునరభసచేస్తున్నారు..రబందులవ్యవహరిస్తున్నారు..హైడ్రా పెద్ద వాళ్ళ జోలికి వెళ్ళడం లేదు..ముందు లాండ్ గ్రబార్స్,పెద్ద వారి నుండి వస్తే..అపుడు పేద వాళ్లకు కొంత భరోసా కలుగుతుంది.ప్రభుత్వం లక్ష్యం గురి తప్పుతుంది.కాంగ్రెస్ కు మిత్ర పక్షం గా ఉన్నాం, అదే సమయం లో పేద వాళ్లకు అండగా ఉంటాం.హడావిడి గా చేయాల్సిన అవసరం లేదు..అలా చేస్తే, పేద ప్రజలు నష్టపోతారు 100మంది దొంగలు తప్పించుకున్న,ఒక్క నిర్దోషి శిక్షించబడొద్దు.హైడ్రా మంచి కి ఉపయోగిస్తే,మేము సపోర్ట్ చేస్తాం.మూసి నీళ్ళతో పంటలు పండుతాయి,కానీ అవి తినే పరిస్థితి లేదు అని నల్గొండ వసూలు చెప్తున్నారు.పేదవారి ఇళ్లు కూల్చాలని నిర్ణయం తీసుకుంటే,వారికి ప్రత్యయంచూపాలి.భూములు కొన్నుకున్న వారికి ఖాళీ చేయించాలని పరిస్థితి వస్తె వారి అప్పటి వరకు ఖర్చు పెట్టిన దాని కంటే మంచి ప్యాకేజీ ఇవ్వాలి.భూ కబ్జా వారు ఎంత మంది ఉన్నారు అని గుర్తించాలి..ప్రభుత్వ స్థలం లో అనేక మంది గుడిసెలు వేసుకొని ఉన్నారు,అలా ఉన్న పెద వారి జోలికి వెళ్లొద్దు.హైడ్రా వల్ల పెద వారి జోలికి వెళ్లొద్దు,పెద్ద వాడి గుండెలు అదరాలి.ఒక్క శ్వేత పత్రం విడుదల చెయ్యాలి.పౌర హక్కుల కోసం నిలబడ్డా వారు ప్రొఫెసర్ సాయిబాబాగత ప్రభుత్వం చేసిన తప్పులు ,ఇపుడు ఈ ప్రభుత్వం కూడా చేస్తుందిపోలీసులు సాయి బాబా డెడ్ బాడీ పార్టీ ఆఫీస్ లో పెట్టనివ్వలేదుబిఆర్ఎస్ చెప్పుల్లో కాళ్లు పెట్టీ కాంగ్రెస్ నడవొద్దు..

## ఇటీవల మరణించిన రిటైర్డ్ వీడీఓ కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ వీడీఓ,కోత్వాల్ రామలు,ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్,మహేష్, పర్వేజ్, దిలీప్ తదితరులు.

# జీవో 29 ని రద్దు చేసి బీసీ లకు న్యాయం చేయాలి



**-భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్..**

**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 రీ నోటిఫికేషన్ లో భాగంగా తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని ,దిని వల్ల ఎస్సీ, ఎస్టీ,బీసీ లు త్రివంగ నష్టపోతున్నారని భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరిలో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ, ఎస్సీ, ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాల వారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని భీమ్ ఆర్మీ తీవ్రంగా ఖండిస్తూ, అగ్రవర్ణ ఆదిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలి అని ఆయన కోరారు.. నీళ్ళు,నియామకాల మిద నటి యువతకు ఉద్యోగాలు రావట్లేదు అనీ నిరుద్యోగ యువత అంత కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇటువంటి నిరసన దీక్షలు చేపట్టడం దురదృష్టకరమని అన్నారు అగ్రవర్ణాల కు తొత్తుగా వ్యవహరిస్తూ, ఉద్యోగాల విషయంలో అగ్రకులాల వాళ్లే ప్రభుత్వ ఉన్నతాధికారులుగా నియమించుకునే తలంపుగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంధని ఇది సరియైన కధని అన్నారు.ఈ జీవో 29 రద్దు చేయకుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఒక ఉద్యమం రూపంలో ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామనీ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఎరవెల్లి సందీప్,రాజు , దొబ్బల అరుణ్, ప్రవీణ్ ,దిలీప్, ఎగదండి సుదీర్,టేకుమల్ల అక్షయ్, ,బొడ్డు ప్రశాంత్ , సదు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం



**-స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సత్తా చాటాలి..**

**-డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి తో కలిసి శ్రీ పెద్దమ్మతల్లి క్షేత్రంలో ప్రత్యేక పూజలు..**

**గజ్వేల్ అక్టోబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కష్టపడి పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖాల్సాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డితో కలిసి శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజల అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, చల్లని చూపు సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్రలు పన్నుతుండగా, ప్రజల సంపూర్ణ ఆశీస్సులు, వారి అండతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయాలతో ముందుకెళుతున్నట్లు చెప్పారు. ఆలాగే కాంగ్రెస్ పార్టీకి పటిష్ట నాయకత్వం ఉండగా, వారి అండతో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి సర్పంచ్ మొదలు జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీలను కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా కష్టపడిన పార్టీ కార్యకర్తలకే నామినేటెడ్ పోస్టుల భర్తీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరామ నర్సింలు ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెల్ల మల్లేశం ముదిరాజ్, మాజీ ఎంపీపీలు మోహన్, విద్యా కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గొడుగు జనార్ధన్, నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జింక మల్లేశం, ప్రవీణ్ గౌడ్, శివారెడ్డి, నర్సింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, కొ%శీ%డగళ్ల గణేష్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి




**-సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు..**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20 మన వార్త ప్రతినిది** ఘవపురం శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి ఈ మహాసభల కంటే ముందు గ్రామంలో భారీ ర్యాలీగా సిపిఎం శ్రేణులు ర్యాలీగా వచ్చాయి అనంతరం మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు మురుపిటి రాములు పతాకావిష్కరణ చేసినారు మహాసభలో మురిపుటి రాములు గారి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారెంటీల పేరుతో అమలు కానీ ఆగ్ధానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తానని చెప్పి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు అధికార పార్టీ వారిని కమిటీ లో పేర్లుగా ఉంచి కాలయాపన చేస్తున్నారని ఈ రోజున సిమెంటు స్టీలు ధరలు పెరిగినయని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఇల్లు కట్టాలంటే కనీసం 10 లక్షల రూపాయలు ఒక ఇంటి కాయే అవకాశం ఉందని అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలమున్నచోట పది లక్షల రూపాయలు ఇంటికి చొప్పున ఇవ్వాలని సెలవు లేని వారికి ప్రభుత్వమే స్థలం కొనుగోలు చేసే ఇందిరమ్మ ఇవ్వాలని రైతు రుణమాఫీ కావటం లేదని రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి సుమారు 5000 మంది రైతులకు రుణమాఫీ కాలేదని రేషన్ కార్డు పేరుతో ఆధార్ కార్డు పేరుతో ఏదో ఒక వంక చూపి రైతులను మోసం చేయాలని చూస్తున్నా ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇంకా ఇవ్వలేదని రైతులు భరోసా వెంటనే ఇవ్వాలని కూలి బందు కూలీలకు ఇవ్వాలని రుణాలు ఇవ్వాలని ప్రతి పేద మహిళలకు 2500 ఇస్తానని చెప్పిన హామీ నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ రాములు చీపు వెంకన్న మురిపుటి నగేష్ విద్యల నాగరాజు అంజమ్మ గార్ల రాజు గురుకుల నాగరాజు తంబళ్ల శీను వేల్పుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్



**జహీరాబాద్, అక్టోబర్ 20 (మన వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని నిరసిస్తూ, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారి 65 జహీరాబాద్ ఆర్టీసి బస్ స్టాండ్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను తప్పినందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నా మని అన్నారు. వర్షాకాలం రైతు బందును ఇవ్వకపోగా, 7500 రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చావు కబురు చెప్పినట్లు మంత్రి ప్రకటన చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆరు గ్యారంటీల అమలును కాలయాపన చేస్తున్నారని, ఇందిరమ్మ ప్రజా పాలనలో రైతు బరోసా లేదని, వృద్ధులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు 4వేల రూపాయలు పెంచుతామని, ప్రతి మహిళకు 2500 రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , పిఎసిఎస్ చైర్మన్ లు ప్రవంతి అరవింద్ రెడ్డి, మచ్చేందర్, ఎస్సీసెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, న్యాల్కల్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, నాయకులు నారాయణ, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పవనపుత్ర కాలనీలో దొంగతనం



**-16 గ్రాముల బంగారం 60000 దొంగతనం..**

కాలనీలో వరుస దొంగతనాలు భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి సమీపంలో గల పవనపుత్ర కాలనీలో ఈరోజు ఉదయం దొంగతనం జరిగింది... ఉదయం 9 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోకి వచ్చిన బీరువా పగలగొట్టి అందులో ఉన్న 16 గ్రాముల బంగారంతో పాటు 60 వేలు దొంగలించినట్లు ఇంటి యజమాని రవి గౌడ్ తెలిపారు.. అదేవిధంగా పక్కనే ఉన్న శేఖర్ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు..కాలనీలో గత కొంతకాలంగా వరుస దొంగతనాలు అవుతుండడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు..

## మహబూబ్ నగర్ పట్టణం వివి కన్వెన్షన్ హాల్



హన్వాడ మండలం పెద్ద దర్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బస్సి శ్రీనివాసులు కుమార్తె చిరంజీవి పూజిత పుట్టు చీర కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై చిరంజీవి పూజిత ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ,బెక్కెరి మధుసూదన్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, టంకర కృష్ణయ్య యాదవ్, దేవేందర్, గోనెల శ్రీనివాస్, వేపూర్ యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు..



**నిజాంపేట్, అక్టోబర్ 20(మనవార్త ప్రతినిధి )** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు, నాయకులు నబీ, ఖాన్ సాబ్, మక్సుద్ అలీ, సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేట లో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గంభీరావుపేట మండల ,అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి** మల్లారెడ్డిపేటలో కొత్తపెల్లి ప్రాథమిక వ్యవసాయ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ చేతుల మీద వరి ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని మల్లారెడ్డిపేటలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న వడ్లు కు 500 రూపాయలు బోనస్ తొ పాట పంటకు సరైన మద్దతు కలిపిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నారు తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొవడం జరుగుతుంది గత పాలకులు రైతులను తూకం విషయంలో అనేక మోసాలు దోపిడీలు చేసి సొమ్ము చేసుకున్న సంగతి మనందరికీ తెలుసు.రైతులు దళారుల మాటలకు మోసపోవద్దని పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రంలోనే విక్రయించు కోవాలని రైతులకు ఈ సందర్భంగా విన్నవించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ,కేడీసీసీ వైస్ చైర్మన్ గాండ్ల రాజం, కొత్తపెల్లి సెక్రటరీ రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, రమేష్ రెడ్డి రాజు గ్రామ శాఖ ఎస్సీ సెల్ ఆంజనేయులు, డైరెక్టర్లు బాల్ రెడ్డి లక్ష్మణరావు రాజం ప్రభాకర్ లింగం రాజనర్సు, అజాం విట్టల్ గంగరాజు గౌడ్ సత్తయ్య కృష్ణమూర్తి రాజారాం రెడ్డి బంగ్లా రాజు రాజశేఖర్ కొక్కురాజ్యం లచ్చయ్య లు మరియు పార్టీ శ్రేణులు రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాజన్న ఆలయంలో పోగొట్టుకున్న బ్యాగును మరియు మొబైల్ అప్పగించిన ఏఎస్ఐ



**వేములవాడ అక్టోబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నిత్యం వేలాది మంది భక్తులు రాజన్నను దర్శించుకోవడం జరుగుతుంది. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు తమ వస్తువులు పోగొట్టుకున్నట్లయితే రాజన్న ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తెలిసిన వెంటనే వాటిని గుర్తించి చౌకచక్యంగా అప్పగిస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఆదివారం రోజున హైదరాబాద్ గచ్చిబౌలి నుండి వచ్చిన భక్తులు బ్యాగ్ మరియు మొబైల్ పోవడంతో రాజన్న ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కరణ్ సింగ్ ఈ విషయం తెలిపిన వెంటనే స్పందించి వెంటనే చౌక చౌక్యంగా గుర్తించి ఎస్పీఎఫ్ సిబ్బంది పోయిన బ్యాగును మరియు మొబైల్ ను భక్తులకు అప్పగించారు. ప్రతి ఒక్కరూ వీరిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న దేవాలయ హెడ్ కానిస్టేబుల్ నరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు ఏడ్చినా ఎవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు



**-రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుం..**

**కోయిల్ కొండ. అక్టోబర్ 20. (మన వార్త ప్రతినిధి,)** రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కటితం పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకంగా ధర్నా చేశారు ఈ సందర్భంగా కోయిలకొండ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులు పక్ష నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళు పెట్టిస్తున్నారని పేర్కొన్నరు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు.

## మా పరీక్షా విధానాన్ని కోర్టులూ సమర్థించాయి దేవరకద్ర ఎమ్మెల్యే




**మహబూబ్ నగర్. అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి,):** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదని, కానీ మా ప్రజా ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో డీఎస్సీ వేసి, 56 రోజుల్లోపే పూర్తి చేసి 11వేల మందికి టీచర్ పోస్టింగ్ లు ఇచ్చి రికార్డు సృష్టించామని గర్వంగా తెలియజేశారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్-1 అంటూ కాలయాపన చేస్తూ, కోర్టుల కేసుల పేరుతో గ్రూప్ -1 ను బిఆర్ఎస్ కాలయాపన చేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రూప్ - 1 కూడా ఎక్కడ విజయవంతంగా పూర్తి చేస్తుందో అన్న భయంతో ఈ పరీక్షను వాయిదా వేయించాలని కేటీఆర్ లాంటి వారు కొంతమంది భాజపా నాయకులతో కుమ్మక్కై గ్రూప్ -1 అభ్యర్థులను రెచ్చ గొట్టాలని చూశారని, వారి పప్పులు ఉడకలేదని పైగా గ్రూప్ 1 అభ్యర్థులు బిఆర్ఎస్ నాయకులను నిలదీసి, తరిమేశారని అన్నారు. కొందరు గ్రూప్ -1 అభ్యర్థులు హరీష్ రావు, కేటీఆర్ లాంటి దగుల్ బాజీల మాయమాటలకు ఆకర్షితులై అవాంచనీయ ఘటనలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.మూసీ పునరుజ్జీవంపై కేటీఆర్ చేస్తున్న ఆరోపణల్లో పసలేదని, మూసీపై చిల్లర రాజకీయాలు చేస్తే హరీష్ రావు, కేటీఆర్ లకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు ఇష్టపూర్తిగా ఇండ్లు ఖాళీ చేసి వెళ్తుంటే.. కేటీఆర్ తట్టుకోలేక మతిలేని ఆరోపణలు చేస్తున్నారని జియంఆర్ మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మహబూబ్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు . వెంకటేష్ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ గారు, జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ మహబూబ్నగర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేష్ , జడ్చర్ల కాంగ్రెస్ నాయకులు బండ్ల రవీందర్ రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంటాలలలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యండి హమీద్ ఆధ్వర్యంలో గోరంటాల జి రాజయ్య అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో అయినటువంటి ఖర్చు 29 వేల రూపాయల %జవీ=ఖీ% చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది , ఈ సందర్భంగా లబ్ధిదారుడు జి రాజయ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, హమీద్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని వారన్నారు, గత ప్రభుత్వాలు నిరు పేదలు సీఎంఆర్ఎఫ్ లబ్ధి కోసం అర్జీ పెట్టుకుంటే టిఆర్ఎస్ పార్టీ వారిని ఏనాడూ పట్టించుకోలేదు దరఖాస్తు పేపర్లను కుప్పలు కుప్పలుగా మూలన పడేసి వారి స్వలాభావం కోసం వారి కమిషన్ల కోసం కక్కుర్తి పడుతూ నిరుపేదలను అనేక ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలను ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలను బడుగు బలహీన వర్గాలను హక్కున చేర్చుకుని వారు దరఖాస్తు చేసుకున్న సీఎంఆర్ ఎఫ్ నిధులను వెంట వెంటనే లబ్ధిరులకు చేకూర్చే విధంగా ప్రజాపాలన సాగుతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను అని వారన్నారు అలాగే ఇదివరకు ఆరోగ్యశ్రీ రెండు లక్షలకు పరిమితం ఉండడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షలకు పెంచి నిరుపేదలకు అండదండగా ఉన్నదని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో హమీద్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చి అంజయ్య పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్ ప్రసాద్ అస్లాం మంత్రి అంజయ్య బంగ్లా రాజు గౌడ్ జంగం రాజులు కుక్కురాజం దెశెట్టి రాజశేఖర్ యాదగిరి పిఎసిఎస్ అంజిరెడ్డి శ్రీనివాస్ పోతు దేవయ్య పవన్ సోను, మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం వాసవి క్లబ్ గవర్నర్ భానురి నర్సింలు




**గజ్వేల్ అక్టోబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని రామాలయం దేవాలయంలో వాసవి క్లబ్ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ప్రెసిడెంట్ జగయ్యగారి శేఖర్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గో సేవ నిర్వహించి, అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించి, కస్తూరిబా విద్యాలయంలో సుమారు ఐదు వందల మంది విద్యార్థినులకు నోటు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ భానురి నర్సింలు, రీజియన్ చైర్మన్ మహంకాళ శ్రీనివాస్, జోన్ చైర్మన్ తోడుపునూరి కృష్ణ వేణి, డిస్టిక్ ఆఫీసర్ కొండా శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు, ఇటీవల కస్తూరిబా పాఠశాలలో సిడ్ బాల్ తయారీ చాలా గొప్ప కార్యక్రమం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ యూత్ గజ్వేల్– ప్రజ్ఞాపూర్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్ కుమార్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ మర్యాల అనిత, ప్రధాన కార్యదర్శి తెరాల పద్మ ,కోశాధికారి మహంకాళి చండిక, జగ్గయ్యగారి లత, సిద్ది బిక్షపతి, వెంకటేష్, ఉమేష్ ప్రశాంత్, సిద్ది రామచద్రం, సత్యనారాయణ, ఉప్పల చంద్రశేఖర్, రామచంద్రం, బుస్స సిద్దేశ్వర్, రమేష్, మర్యాల భద్రయ్య, ఉమేష్,ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు



పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే ) సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్.పి శ్రీ కే. నారాయణ రెడ్డి తెలియజేశారు.పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో బాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.

## కత్తి పేరయ్యకు నివాళులర్పించిన సిపిఐ మండల నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 20 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సిపిఐ పార్టీ మండల నాయకులు కత్తి వెంకన్న గారి నాన్నగారు కత్తి పేరయ్య గారు అనారోగ్యంతో మృతి చెందారు ఆ విషయం తెలియగానే సిపిఐ పార్టీ మండల కార్యదర్శి భూక్యాదస్రు సంయుక్త కార్యదర్శి కోమరి హనుమంతరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సిపిఐ పార్టీ మండల నాయకులు బొడ్డు కేశవరావు మూడు గణేష్ బుక్య మంగయ్య ముక్కెర మురళి దొడ్డ వెంకన్న గార్లు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## 26న వరంగల్ లో ఎంఆర్ పిఎస్ బహిరంగ సభ విజయవంతంచేయండి



**హసన్ పర్తి అక్టోబర్20(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)** :ఈ నెల26న వరంగల్ లో జరుగబోయే ఎమ్మార్పీఎస్ భారీ బహిరంగ సభను విజయవంతంచేయాలని ఎంఎస్పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు.ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్బంగా ఆరేపల్లి పవన్ మాదిగ మాట్లాడుతూ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరగబోయే సభకు మాదిగలు,మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయం వంతం చేయాలనీ కోరారు. వర్గీకరణకు అమలు చేయడానికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు జరగకుండా ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే వరకు ఉద్యోగ నియామకం చేపట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ, అంబాల రమేష్, రామంచ చిన్ని, రామంచ కిషన్, రామంచ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీలో పర్యటించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**తెలంగాణ స్టేట్ ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్20,(మనవార్త).**

పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడా,వెంకటాద్రి టౌన్షిప్ ఫేజ్ 2,3 యాదాద్రి కాలని, వెంకటపురం, వైభవ్ కలని, కొర్రేములలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి కాలనీ వాసులతో నడుస్తూ పలు సమస్యలు అడిగి తెలుసుకున్న చైర్మన్ కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు కౌన్సిలర్ సుర్వి రవీందర్ నాయకులు అకిటీ బాల్ రెడ్డి, కాలనీ వసూలు సతీష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోకో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు



**గంభీరావుపేట అక్టోబరు 20 అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి**

ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి కోకో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ కాంపిటీషన్స్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మినీ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. దీనిలో గంభరావుపేట మండలం టీమ్స్ అనగా అండర్ 14 బాలుర కోకో టీం ప్రథమ స్థానం సాధించడం జరిగింది. అండర్ 14 గర్ల్స్ కోకోటి ప్రథమ స్థానం సాధించడం జరిగింది. అండర్ 14 బాయ్స్ కబడ్డీ ప్రథమ స్థానం సాధించడం జరిగింది. అండర్ 14 బాయ్స్ వాలీబాల్ ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. అదేవిధంగా అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్ లో మొదటి స్థానం సాధించడం జరిగింది. రన్స్ లో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. షాట్ పుట్ లో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. ఈ విధంగా గంభీరావుపేట మండలం యొక్క టీం జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. దీనిలో జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు. విజయానికి క్రియాశీలక పాత్రను పోషించడం జరిగింది. ఈ విజయాలను సాధించడం చాలా ఆనందకరమని గంభీరావుపేట ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ బి భాను పీడీ జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి పాఠశాల వారు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గెలుపుకు తోడుగా ఉన్నటువంటి వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు టీచర్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించి జిల్లా స్థాయి పోటీలకు పంపించినటువంటి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ప్రమదకరంగా మారిన గుంతలు..



**జమ్మికుంట, అక్టోబర్ 20( మన వార్త ప్రతినిధి):**

ప్రధాన రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు ఉడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.పట్టణంలోని రైల్వే వంతెన పై ప్రమాదకర పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.హుజురాబాద్ జమ్మికుంట కు నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి గుంతలతో ప్రమాదం పొంచి ఉంది.రాత్రి పూట ప్రయాణం అంటేనే ఈ రోడ్డు పై ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి మరమత్తులు చేపట్టాలని వాహనదారులు,స్థానికులు కోరుతున్నారు.

## కాకతీయ కాలనీ ఫేజ్2 ముఖద్వారాన్ని ప్రారంభించిన కొత్త రవిగౌడ్



**తెలంగాణ స్టేట్ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్20,(మనవార్త)**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచెర్ల రెండవ డివిజన్ కాకతీయ కాలనీ పేజ్ 2 అధ్యక్ష కార్యదర్శుల,కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో కాలనీ ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేసి,ముఖ ద్వారం వద్ద కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్. అనంతరం కాలనీలో పర్యటిస్తూ కాలనీ సభ్యులు తన దృష్టికి తెచ్చిన సిసి రోడ్డు, డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కొత్త రవి గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బీతోజు భాస్కర్ చారి,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు కేదారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి రామ్ చరణ్,కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్,శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,అజయ్,విక్రమ్, భాస్కర్, గిరిధర్,సిద్దులు,రంజిత్, మహేందర్,రామ్మూర్తి, విజయానంద్,కాలనీ మహిళలు, అనురాధ,విమల,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల నిరసన..



**జమ్మికుంట, అక్టోబర్ 20( మన వార్త ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయిందని సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సొసైటీ చైర్మన్ పొంగంటి సంపత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో మాత్రం విఫలమైందన్నారు. వానకాల పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు అందిస్తామని చెప్పి స్వయాన వ్యవసాయ శాఖ మంత్రి ఈ పంటకు రైతుబంధు ఇవ్వలేమని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు కింద ప్రతి సీజన్ కు ఎకరాకు 5 వేలు అందించిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ రైతుల నడ్డి విరిచే విధంగా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండి పడ్డారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులుకు ఆంక్షలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి రైతు భరోసా అందించాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,రైతు సంఘం నాయకులు కనపర్తి లింగారావు,అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి



**-బిఅర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో**

**హసన్ పర్తిఅక్టోబర్20(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**:తెలంగాణ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతు భరోసా అమలు చేయాలని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి రజినీ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద హన్మకొండ -కరీంనగర్ రహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రజిని కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాలపు రైతు భరోసా 15వేలు ఇవ్వకుండా ఎగగొట్టిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగల్బాలు పలికి,రైతు ఓట్లతో గద్దెనెక్కి తీరా రైతులను విస్మరించడం శోచనియమని అన్నారు.ఈ ప్రభుత్వం రైతు భరోసా కింద 15 వేలు ఇస్తానని హామీ ఇచ్చిందో వెంటనే ఈ వర్షాకాలపు రైతు భరోసా క్రింద ఇవ్వవలసిన 15 వేలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతులందరినీ కూడగట్టి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్,66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజు,చంద్రమోహన్, దికొండ బిక్షపతి, చేరాలు,శరత్, బోడ యుగంధర్, రాకేష్,ప్రశాంత్ రెడ్డి,కిషన్,సాంబయ్య,రవి, ఎల్లస్వామి, రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే కాలంలో సమరశీల పోరాటాలు చేస్తాం...




**జహీరాబాద్, అక్టోబర్ 20 (మన వార్త)**: జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం శెట్కార్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఎం సంగారెడ్డి జిల్లా 3వ మహా సభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. సభలో సీపీఐ ఎం రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించారు. పరిస్కారానికి నోచని సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని దారి మళ్లించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరిట డ్రామా మొదలు పెట్టిందని ఆరోపించారు. అఖిల పక్షం పిలిచి చర్చించిన తర్వాతే మూసీ ప్రక్షాళన చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు అన్నారు. పోటీ పరీక్షలు రాయాల్సిన మేధావులు, చదుకోవాల్సిన గురుకుల విద్యార్థులు ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల రోడ్డు మీదికొచ్చి ఆందోళన చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. రైతు బంధు, భరోసా రాక, రుణమాఫి అందరికీ కాకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో లక్ష పేద కుటుంబాలు ఇళ్లు లేక గుడిసెలేసుకొని పోరాడుతుంటే, ప్రభుత్వం కేసులు పెట్టి జైల్లో పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. 17 ఏళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు పెరగపోవడంతో దుర్భరమైన జీవితాలు గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో వేలాది ఎకరాల సాగు భూముల్ని రైతుల నుంచి లాక్కొని పరిశ్రమలకు కట్ట బెడితే నిర్వాసితులకు అండగా సీపీఎం పోరాడిందని తెలిపారు.ామచంద్రం నిమ్జ్ భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించే వరకు సీపీఎం పేదల పక్షాన పోరాడుతుందని అన్నారు. సీపీఎం పోరాటాలు వల్లనే రైతులు, పేదలకు న్యాయం చేకూరిందని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా సీపీఎం అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. సభలో సీపీఎం రాష్ట్ర నాయకులు వీరయ్య, చుక్క రాములు, జే మల్లికార్జున్, ఆముదల మల్లారెడ్డి, ఎ మల్లేశం, సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యవర్గ సభ్యులు మల్లేశం, కే రాజయ్య, రామచంద్రం, ఎ మాణిక్యం, జి సాయిలు, జిల్లా నాయకులు మహిపాల్, నర్సయ్య, రాజిరెడ్డి, చంద్రన్న, సంగన్న, వీరయ్య గౌడ్ తదితరులున్నారు.

## రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**శాయంపేట అక్టోబరు 20 (మన వార్త ప్రతినిధి):**ఈ సందర్భంగా మెతుకు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులకు వర్షాకాలంలో ఇవ్వాల్సిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని, ఎన్నికల హామీల ప్రకటించిన విధంగా అన్ని రకాల పంటలకు బోనస్ ప్రకటించాలని, ఆరుగ్యారెంటీలోని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, మహిళలకు స్కూటీ, 2500/-రూ వెంటనే ఇవ్వాలని, కెసిఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల నీరు పుష్కలంగా ఉండి పంటలు బాగా పండుతున్నందున రైతు భరోసా వెంటనే ఇచ్చి రైతులను ఆదుకోవాలని నిరసన తెలుపుతూ రానున్న రోజుల్లో రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుసుకు పడి తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గడిపే విజయ-విజయ్,మాజీ సర్పంచులు అరికెళ్ల ప్రసాద్, గజ్జెల లావణ్య-రాజు, గుండెకారి రజిత ,శానం మంజుల-పరమేశ్వర్, శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్,గాదె రాజేందర్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,పసుల ప్రవీణ్ కుమార్ మండల యూత్ అధ్యక్షులు మారేపెల్లి మోహన్, రైతుబంధు సమితి అధ్యక్షులు కర్రు ఆదిరెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సీనియర్ నాయకులు సావుళ్ల కిష్టయ్య ,దూదిపాల రాజిరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, కరుణ్ బాబు, పొడిశెట్టి గణేష్, కర్ణాకర్, దైనంపల్లి సుమన్, కూతాటి రమేష్, దేవన్న, రాజు, సుభాష్, తిరుపతి రెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, సుధాకర్, దూలం నాగరాజు, కోసరి రాజు, రత్నాకర్, బోడకుంటి సురేందర్,కుసుమ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల ఛలో నాగర్ కర్నూల్ గోడపత్రిక ఆవిష్కరణ

**అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి**



కల్వకుర్తి అతిథిగృహంలో ఈనెల 27వ తారీకు నిర్వహించబడే మాలల ఆత్మగౌరవ సభ యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కల్వకుర్తి మాల మహానాడు నాయకులు పంబల్ల సుధాకర్, పంబల్ల చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి చిన్న వెంకటేష్ హాజరై గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ మాలలు ప్రతి గ్రామంలో నుంచి అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలోపంబల్ల సుధాకర్, సామ శేఖర్, పంబల్ల చంద్రశేఖర్, కనుక స్వామినాథ్, రావుల మురళి కృష్ణ, ఎనుగొండ నరేందర్, శంకరయ్య, నాయిని తిరుమలేష్, బాలస్వామి, సామ రమేష్, గాజుల శ్రీనివాసులు, విష్ణు, అనంత రాములు, సామ బాలకృష్ణ, కమటం విజయ్, కమటం మనోహర్రావు, జంగిలి ఆనంద్, జంగిలి శ్రీనివాసులుమరియు మాల మహానాడు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెసు పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటది..



**జమ్మికుంట, అక్టోబర్ 20( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటదని, హామీలు నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల తోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చిందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి సొంత ఇల్లు మంజూరు చేయకుండా పేదలను అణిచివేతకు గురిచేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కొరకు గ్రామాలలో కమిటీల ఏర్పాటుతో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు అవుతుందని దీమా చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి పొన్న%శీ% ప్రభాకర్,హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ల చొరవతో ప్రతి ఒక నిరుపేద కుటుంబానికి లబ్ధి చెందుతుందని ఆశ భావం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటది హామీలు నెరవేరుతుందని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గజ్వేల్ అక్టోబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్ లో అహ్మదీపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల 1997 -1998 సంవత్సరం పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాడు చదువుకున్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కష్టసుఖాలను పంచుకొని పూర్వ విద్యార్థులు ఆనందంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు , ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దాదాపుగా రెండు దశాబ్దాల క్రితం చదువుకున్న చిన్ననాటి మిత్రులం ఒక చోట కలవడం చాలా సంతోషంగా ఉందని, ప్రపంచంలో అన్ని బంధాల కన్నా స్నేహ సంబంధాలు గొప్పవని కొనియాడారు. రాబోయే రోజుల్లో మేమందరం ఒకరికి ఒకరం తోడుగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, భసిరోద్దీన్, బంగారు రెడ్డి, జయ రాములు, నర్సా గౌడ్, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిందే

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, ఎస్ వీరయ్య...**

**జహీరాబాద్, అక్టోబర్ 20 (మన వార్త):** అర్హులైన పేదలకు, దరఖాస్తుదారు లకు ప్రజాపాలన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. రెండు రోజులపాటు జహీరాబాద్ పట్టణంలో జరుగుతున్న మహాసభల్లో 15 రకాల తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ప్రవేశపెట్టింది. ఈ మహాసభల సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల కోసం ప్రజా పాలనలో లక్షలాదిమంది ప్రజల దరఖాస్తులు తీసుకొని అమలు చేయకుండా వాటిని విస్మరించి, రకరకాల కారణాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ అందరికీ మాఫీ పూర్తిస్థాయిలో జరగ లేదన్నారు. గృహలక్ష్మీ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 500 రూపాయల గ్యాస్ కూడా పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా కూడా రైతుల్లో ఎలాంటి భరోసా నింపడం లేదన్నారు. పింఛన్ల కోసం ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధరలను పెంచి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం మూలంగా ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, కార్యవర్గ సభ్యులు బి మల్లేశం, కె రాజయ్య, బి రాంచందర్, ఎ మానిక్, జి సాయిలు, ఎం నర్సిములు, మహిపాల్, యాదగిరి, ప్రవీన్ కుమార్, విద్యాసాగర్, నాయిని లలిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, అక్టోబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకొన్న అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు,వీరి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జీ రమేష్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ప్రోటోకాల్ ఇంచార్జ్ ఎడ్ల శివ సాయి ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ టౌన్ సిఐ వీరప్రసాద్ ఉన్నారు.

## అభివృద్ధి లో కల్వకుర్తి వెనుకబాటుకు జైపాల్ యాదవ్ కారణంలి

**అక్టోబర్ 20 మన వార్త ప్రతినిధి**



కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి పోవడానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కారణమని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు,రాష్ట్ర రాజధానికి కూత వేట దూరంలో ఉన్న దశబ్దాల కాలంగా కల్వకుర్తి నేటికి ఆశించినంత అభివృద్ధి సాధించలేకపోయిందని, దానికి కారణం మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన జైపాల్ యాదవ్ అహంకారం, అభివృద్ధి పై చిత్తశుద్ధి లేకపోవడమేనని ఘాటుగా విమర్శించారు. ,కల్వకుర్తి అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పై ,జైపాల్ యాదవ్ అక్కసుతోనే ఉద్దేశపూర్వక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జైపాల్ యాదవ్ కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన ఆయన ప్రవర్తన తీరు మరకపోవడం శోచనీయమన్నారు.మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా గెలిచిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు గెలిచిన 9 నెలలకే కె.ఎల్.ఐ కాలువలో నీళ్లు తీసుకొచ్చారు.అమనగల్లు లో 2018 సంవత్సరం లో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరిందా మీరు 5 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి మీరు ఏం పనిచేశారు. పని చేసి ఉంటే ఇప్పటికి నీళ్లు వచ్చేటివి మొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి గెలవగానే జూన్ 15 వ.తేదీన పనులు ప్రారంభించారు.అప్పుడే ఇక్కడ నీళు వస్తున్నాయి. ఇదేనా మీ అభివృద్ధి జీవో పేపర్లు చూపిస్తారు ఒక్క జీవో అయిన అయిందా. అమనగల్లు లో కనిసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించలేకపోయారు.4 రోజుల క్రితం ఎమ్మెల్యే కసిరెడ్డి కల్వకుర్తి అభివృద్ధి కి 204 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చారు అనే విషయం గుర్తు చేశారు.మీరు అభివృద్ధి చేయలేదనే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు మీకు గుణపాఠం చెప్పారు, అభివృద్దే ధ్యేయంగా పనిచేసే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించి పట్టం కట్టారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ మేడిగడ్డ అధ్యక్షుడు రాజ్ కుమార్.రమేష్ నాయక్.రాములు.నరేష్ నాయక్.తదితరులు పాల్గొన్నారు

## అందరూ ఏకమైనప్పుడే ఎంవీఎస్ కళాశాల అభివృద్ధి సాధ్యం



**-ఎంవీఎస్ కళాశాల స్వరూపం మార్చాలి.**
**-శాశ్వతంగా మౌళిక వసతులను కల్పించాలి..**
**-తెలంగాణ రాష్ట్రంలోనే ఎంవీఎస్ కళాశాల బెస్ట్ కళాశాల గా రూపొందించాలి.**

అందరూ ఏకమైనప్పుడే ఈ ఎంవీఎస్ కళాశాల అభివృద్ధి సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంవీఎస్ కళాశాల లో జరిగిన పూర్వపు విద్యార్థుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనకు భగవంతుడు ఒక మంచి అవకాశం ఇచ్చాడని, ఆ అవకాశం ఉపయోగించి కళాశాల అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. 1965 - 2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరి పేరును , వారి ఫోన్ నెంబర్ లను సేకరించాలని, ఆ వివరాలను తనకు కూడా ఇవ్వాలని, ఇలా సేకరించిన వారిని ఒక ప్లాట్ ఫాం మీదకు తెచ్చే ప్రయత్నంగా ,ఏదైనా ఒక రోజు ఎంవీఎస్ కళాశాల పేరుతో ర్యాలీ నిర్వహిస్తే బాగుంటుందని, అటు ప్రజల లోను, ఈ కళాశాల చదివిన వారిలోను ఆసక్తి, మీడియా పరంగా మంచి ప్రచారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఫిబ్రవరి లేదా మార్చి నెలలో జరుపుకునే 60 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని, పెద్దలు అందరు కూర్చొని ఎప్పుడు ఏఏ పనులు చేయాలి అనే విషయాన్ని చర్చించి, ఒకరి ఒకరు పనులను విభజన చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. 60 సంవత్సరాల సందర్భంగా నిర్వహించే ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వం నుంచి కూడా ఫండ్ ఎక్కువ తెచ్చే ప్రయత్నం చేద్దామని , ఈ కళాశాల లో మంచి ఆడిటోరియం , అన్ని రకాల మౌళిక వసతులను కల్పించాలని, భవిష్యత్తు తరాలకు ఒక మంచి వసతులతో కూడిన కళాశాల ను అందించేందుకు అందరం కలిసి కృషి చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.వినోద్ కుమార్, కె.ఎస్.రవికుమార్, బుర్రి వెంకట్రామిరెడ్డి, పద్మావతి, ఎన్.పి.వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్లి వ్యక్తి మృత్యువాత..

**ఇల్లందకుంట, అక్టోబర్ 20( మన వార్త ప్రతినిధి):**

ఇల్లందకుంట మండల%శీ% సీతంపేట గ్రామానికి చెందిన పోతన వేణుగోపాల్ కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో కృష్ణానది సమీపంలో దత్తత్రియ స్వామి ని దర్శించుకోవడానికి వెళ్లి కృష్ణ నదిలో ప్రమాదవశాత్తు కాలుజారుపడి మృతి చెందాడు. సీతంపేట గ్రామానికి చెందిన పోతన రాజేంద్రం- సరస్వతి దంపతుల కుమారుడు వేణుగోపాల్ (38) ఈ నెల 17న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలోని కృష్ణ నది సమీపంలో వెలిసిన దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడానికి వెళ్లి కృష్ణ నదిలో స్నానం చేసేందుకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. రెండు రోజులుగా నది పక్కనే ఉన్న బ్యాగు ఉండటాన్ని చూసిన స్థానికులు సమీపంలోని యాపలదిండి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. పోలీసులు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఈనెల 18న ఉదయం తల్లిదండ్రులు కర్ణాటక రాష్ట్రంలోని యాపరధిండి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. పోలీసు వివరాలు తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్ళ చూశారు. కానీ ఆచూకీ లభించలేదు. మరునాడు 19న ఉదయం సంఘటన స్థలం నుండి 40 కిలోమీటర్ల దూరంలో జాలర్లు చేపలు పట్టేందుకు వెళ్లగా మృతదేహం కనిపించడంతో వెంటనే సమాచారాన్ని పోలీస్ స్టేషన్ అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులు నది నుండి మృతదేహాన్ని తీసి చూడగా తమ కుమారుడేనని గుర్తించి తల్లిదండ్రులు బోరున విలపించారు. స్థానిక ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం యాపలదిండి పోలీసులు మృతదేహాన్ని అప్పగించారని కుటుంబ సభ్యులు తెలిపారు. దైవదర్శనానికి వెళ్లి అనంత లోకాలకు వెళ్లిపోయాడంటూ తల్లిదండ్రులు కన్నీరు వినిపిస్తున్నారు. దీంతో సీతంపేట గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## మేడ్చల్ ప్రధాన రహదారిపై నీటి పైపుల లీకేజ్



**మేడ్చల్, మన వార్త ప్రతినిధి అక్టోబర్ 20 :** మేడ్చల్ ప్రధాన రహదారిపై నీటి పైపుల లీకేజ్ సమస్య కొనసాగుతోంది. ఈ లీకేజ్ కారణంగా గత 15 రోజుల నుండి నీరు వృధాగా పోతోంది. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు నీరు వృధాగా పోవడం వల్ల తాగునీటి కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, నీటి పైపుల లీకేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.స్థానికుల డిమాండ్:నీటి పైపుల లీకేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి.నీరు వృధాగా పోవడం నిలుపుదల చేయాలి.ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి.నీటి పైపుల మరమ్మతు పనులు వేగవంతం చేయాలి.ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి

## శివరామకృష్ణ భజన మండలి యొక్క కార్యక్రమం విజయవంతం



**( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

జగిత్యాల జిల్లా వాస్తవ్యులు ఏపీ రాజయ్య రిటైర్డ్ రిజర్వ్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఉత్తమ పోలీస్ సేవ పథక గ్రహీత.శివరామకృష్ణ భజన మండలి.స్థాపించి 60 పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం లో సత్రం బుస్సా శ్రీనివాస్ మరియు ఫుడ్ కమిటీ చైర్మన్ బుసదశరథం అధ్యక్షతన భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారుగా 40 భజన మండలి లు మండల వారీగా జిల్లాల వారీగా 500 మంది హాజరు అయి నిరంతరాయంగా 12 గంటల పాటుగా సత్రంలో భజన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేశారు3భజన అనంతరం సత్రం అధ్యక్షుడు బుస శ్రీనివాస్ శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు ఏపీ రాజయ్యకు సన్మానం చేశారు.ఇట్టి భజన కార్యక్రమానికి హాజరైన 40 మంది గ్రూపులకు మెమెంటోను అందించారు.